





www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం

22 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ధర్మపురి అర్వింద్ అతితెలివిని ప్రదర్శిస్తూ మాట్లాడుతున్నారు: ఆది శ్రీనివాస్

దేశ వ్యతిరేక శక్తులను కలవడానికే

రేవంత్ విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అర్వింద్


దేశ వ్యతిరేక శక్తులను కలవడానికే

రేవంత్ విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అర్వింద్


# తెలంగాణలో భూములకు రికార్డు ధర.. ఎకరం రూ.264 కోట్లు.. ఎవరు కొన్నారో తెలుసా?

తెలంగాణలో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి.

రికార్డు స్థాయిలో ధరలు పలుకుతుండటం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

హైదరాబాద్‌లోని రాయదుర్గంలో ఎకరం భూమి ఏకంగా 264 కోట్లు పలికింది.

దీంతో ఇప్పుడు రియల్ ఎస్టేట్‌లో చర్చనీయాంశంగా మారింది.

ఇంత ధర పలుకడం ఇది రికార్డు..




తెలంగాణలో భూముల ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నాయి. హైదరాబాద్‌లోని రాయయదుర్గంలో ఎకరం భూము ధర వింటే మీరే షాకవుతారు. అక్షరాల 264 కోట్ల రూపాయలు. ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మరోసారి భూముల ధరలు రికార్డు స్థాయికి చేరాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (౧+××జ) నిర్వహించిన భూముల ఆన్‌లైన్ వేలంలో రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి ఏకంగా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ మేరకు ౧+××జ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన భూముల వేలంలో ఇది మరో రికార్డుగా నిలిచింది. టీజీఐఐసీ భూముల వేలానికి భారీ స్పందన లభించింది. టీజీ ఐఐసీలో ఎకరం భూమి ఇంత ధర పలకడం రికార్డు అనే చెప్పాలి.రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో పాన్‌మక్తా ప్రాంతానికి చెందిన మొత్తం 5.25 ఎకరాల భూమిని ౧+××జ ఆన్‌లైన్ వేలానికి పెట్టింది. ఈ భూమికి ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా అధికారులు నిర్ణయించారు. వేలంలో పాల్గొనే బిడ్డర్లకు రూ.10 కోట్ల డిపాజిట్ మొత్తాన్ని నిర్దేశించారు. భారీ విలువ కలిగిన భూమి కావడంతో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పోటీపడి బిడ్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎకరాకు రూ. 264 కోట్ల చొప్పున లెక్కగడితే ఈ స్థలం మొత్తం విలువ రూ. 1,386 కోట్లకు చేరింది.ఇదే ప్రాంతంలో మూడు నెలల క్రితం నిర్వహించిన వేలంలో ఎకరం భూమి రూ.237 కోట్ల ధర పలికినట్లు సమాచారం. తాజాగా ఆ రికార్డును అధిగమిస్తూ రూ.264 కోట్ల ధర నమోదవడం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ డిమాండ్‌కు సంకేతంగా మారింది.

ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉన్న రాయదుర్గం, పాన్‌మక్తా ప్రాంతాల్లో వాణిజ్య, కార్యాలయ, మిశ్రమ వినియోగ అభివృద్ధికి భారీ డిమాండ్ ఉండటమే ఈ స్థాయి ధరలకు కారణంగా రియల్ ఎస్టేట్ వర్గాలు భావిస్తున్నాయి. ౧+××జ భూముల వేలంలో నమోదైన తాజా రికార్డు ధరతో హైదరాబాద్ భూముల మార్కెట్‌లో మరోసారి చర్చ మొదలైంది.

ఈ భూమిని ఎవరు కొన్నారో తెలుసా..?ఎకరం భూమి ఇంత ధర పలుకడం, దీనిని ఎవరు కొన్నారనేదానిపై చర్చనీయాంశమైంది. రంగారెడ్డి జిల్లా రాయదుర్గం ప్రాంతంలో ఉన్న ఈ అత్యంత విలువైన స్థలాన్ని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'మీచీ రియాల్టీస్' పోటీపడి వేలంలో దక్కించుకుంది. నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి ఎంత డిమాండ్ ఉందో తెలిసిపోతుంది.

# సీఎం అమెరికా టూర్‌కు బ్రేక్!



విదేశాంగ శాఖ అనుమతి నిరాకరణతో అమెరికా పర్యటన రద్దు

యూకే పర్యటనకు ఓకే.. లండన్ నుంచే హైదరాబాద్‌కు సీఎం

ఐఓసీ ముఖాముఖి కార్యక్రమమే కారణమన్న ప్రచారం

తెలంగాణ రైజింగ్ బృందాన్ని మాత్రం అమెరికా పంపాలని రేవంత్ ఆదేశం

కేంద్రం నిర్ణయంపై సీఎం విస్మయం.. రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని వ్యాఖ్య

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఆయన విదేశీ పర్యటన నిబంధనలకు అనుగుణంగా లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. దీంతో సీఎం అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. అయితే ఇప్పటికే షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్న యూకే పర్యటనకు మాత్రం కేంద్రం అనుమతినిచ్చింది. దీంతో రేవంత్‌రెడ్డి లండన్ నుంచే ఈ నెల 23న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు.

### అమెరికా టూర్‌కు నో..

ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు విదేశాంగ శాఖ రాజకీయ అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అమెరికా, యూకే పర్యటనలకు సంబంధించిన అనుమతుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 16న కేంద్రాన్ని కోరారు. పర్యటన విధివిధానాలు, ప్రొటోకాల్‌ను పరిశీలించిన విదేశాంగ శాఖ యూకే పర్యటనకు అనుమతినిచ్చింది. అయితే అమెరికా పర్యటనకు మాత్రం నిరాకరణ తెలిపింది. విదేశీ పర్యటనలు ఆయా రాజ్యాంగబద్ధ పదవులకు, పర్యటన ఉద్దేశాలకు అనుగుణంగా ఉండాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. తెలంగాణ సీఎం అమెరికా పర్యటన అందుకు అనుగుణంగా లేదని పేర్కొంటూ అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ విదేశీ పర్యటనలకు కూడా విదేశాంగ శాఖ రాజకీయ అనుమతులు నిరాకరించిన సందర్భాలను ఆయన ప్రస్తావించారు.

### ఐఓసీ కార్యక్రమమే కారణమా?

రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమాన్ని షెడ్యూల్‌లో చేర్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమం కారణంగానే కేంద్రం రాజకీయ అనుమతిని నిరాకరించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే విదేశాంగ శాఖ మాత్రం సీఎం పర్యటన నిబంధనలకు అనుగుణంగా లేదనే కారణాన్నే అధికారికంగా వెల్లడించింది. కేంద్రం అనుమతి నిరాకరించడంతో రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. దీంతో ఆయన ప్రస్తుతం కొనసాగిస్తున్న యూకే పర్యటనను ముగించుకుని లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటన రద్దయినా తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మాత్రం యథావిధిగా

(మిగతా 2వ పేజీలో)



## చిన్నారెడ్డిని సస్పెండ్ చేయండి.. ఖర్గేకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు!

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా.. పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్



పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ

ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా

జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ

పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన



## రాయదుర్గం భూముల వేలం.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలంపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ

వేలాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

గచ్చిబౌలి భూములకు, ఈ భూములకు సంబంధం లేదన్న తెలంగాణ ప్రభుత్వం

ఏవైనా అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన

## కుమార్తె వ్యాఖ్యల వివాదం.. సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ



క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చానన్న కొండా సురేఖ

సీఎం రేవంత్ వచ్చాకే పూర్తి వివరాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ

కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని ఇప్పటికే లేఖలో పేర్కొన్న మంత్రి

ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం, కాంగ్రెస్ అధిష్ఠానం

# అధికారం కోసం క్షుద్రపూజలా?



ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పేదలకు కేటాయించే ఇళ్ల స్థలాన్ని ఉచితంగా అందించడంతో పాటు రిజిస్ట్రేషన్ ఖర్చుల భారం కూడా లేకుండా చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్‌బీనగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో నివసిస్తూ పనిచేస్తున్న పేదలకు నగరానికి అనువైన ప్రాంతాల్లోనే పక్కా ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. శిల్పారామం సమీపంలో విలువైన భూమిని మహిళా సంఘాల కోసం వినియోగించనున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఇందిరమ్మ మహిళా శక్తి' స్టాళ్ల ద్వారా మహిళలు తయారుచేసిన ఉత్పత్తులు, ఆహార పదార్థాలను విక్రయించుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. పెద్ద వాణిజ్య సంస్థలు, ఈ--కామర్స్ వేదికలతో వాటిని అనుసంధానించడం ద్వారా మహిళలకు మరింత మార్కెట్ కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో హక్కుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. 22ఏ జాబితాలోని సర్వే నంబర్లకు ఉపవిభాగ సంఖ్యలు కేటాయించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. న్యాయస్థానాల్లో వివాదాలు ఉన్న భూములను మినహాయించి మిగిలిన వాటిపై ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. చట్టబద్ధమైన హక్కులు ఉన్నవారి భూములు, వాటిపై నిర్మించిన ఇళ్లకు రిజిస్ట్రేషన్ సమస్యలు లేకుండా చూస్తామని సీఎం స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న నిర్ధారణ లేని ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన సీఎం.. భారీగా అప్పుల భారం ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. కోట్లాది మందికి సన్నబియ్యం పంపిణీ, లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, తక్కువ ధరకే వంటగ్యాస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితంలో కూకట్‌పల్లి ప్రజలు అందించిన మద్దతును సీఎం గుర్తుచేసుకున్నారు. గతంలో అధికారాలు, నిధులు పరిమితంగా ఉన్న సమయంలోనూ ప్రజలు తనకు అండగా నిలిచారని అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు, చెరువుల పునరుద్ధరణ, విద్యాసంస్థలు, పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### వచ్చే ఏడాది బోనాలు ఇక్కడి నుంచే

ఇందిరమ్మ టవర్స్‌లో వచ్చే ఏడాది బోనాల పండుగ నిర్వహించే స్థాయిలో నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో అత్యంత విలువైన ప్రాంతాల్లోనూ పేదలకు ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తొలి దశలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని, ఇప్పటివరకు వేలాది దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తామని, ఎలాంటి సిఫారసులకు తావులేకుండా బహిరంగంగా లాటరీ విధానంలో ఇళ్ల కేటాయింపు చేపడతామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల గృహ నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తామని పొంగులేటి తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆయన ప్రకటించడం సభలో చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలు కొనసాగుతాయి**

# రేషన్ కార్డుకు కొత్త భద్రతా కవచం

శనివారం సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కొత్త కార్డుపై తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన హోలోగ్రామ్‌ను ముద్రించారు. అలాగే కార్డును జారీ చేసే పౌరసరఫరాల కమిషనర్ అధికారిక సంతకాన్ని పొందుపరిచారు. వీటివల్ల కార్డు అసలైనదా, నకిలీదా అనే విషయాన్ని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో అర్హులైన లబ్ధిదారులను కచ్చితంగా గుర్తించడంతోపాటు నకిలీ కార్డుల ద్వారా జరిగే అక్రమాలను అరికట్టేందుకు ఈ భద్రతా చర్యలు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. కార్డులో 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అనే పదాలను ఉబ్బెత్తుగా ముద్రించారు. చేతితో తడిమినప్పుడు ఈ అక్షరాలు స్పష్టంగా గుర్తించవచ్చు. దీంతో సాధారణంగా కనిపించే ముద్రణతోపాటు స్పర్శ ద్వారా కూడా కార్డు ప్రామాణికతను పరిశీలించే అవకాశం ఉంటుంది. కార్డులో మైక్రో ప్రింటెడ్ టెక్ట్స్‌ను కూడా ఉపయోగించారు. అత్యంత చిన్న పరిమాణంలో ఉండే ఈ అక్షరాలు సాధారణంగా కంటికి స్పష్టంగా కనిపించవు. పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే వాటిని చదవగలిగేలా రూపొందించారు. సాధారణ ప్రింటర్లతో వీటిని కచ్చితంగా పునర్ముద్రించడం కష్టంగా ఉండటంతో నకిలీలకు ఇది మరో అడ్డుకట్టగా పనిచేయనుంది. 'గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ', 'ఒరిజినల్' వంటి పదాలతో ద్వంద్వ రహస్య చిత్రాలను కూడా కార్డులో పొందుపరిచారు. నిర్దిష్ట కోణంలో చూసినప్పుడు లేదా పెద్దదిగా పరిశీలించినప్పుడు మాత్రమే ఇవి కనిపిస్తాయి. నిపుణులు కార్డు అసలైనదో కాదో నిర్ధారించేందుకు ఈ భద్రతా గుర్తులను ఉపయోగించవచ్చు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ చిహ్నంతో కూడిన వాటర్‌మార్క్‌ను కూడా కార్డులో ఏర్పాటు చేశారు. కార్డును వెలుతురుకు ఎదురుగా ఉంచినప్పుడు ఈ గుర్తు కనిపిస్తుంది. ఇక సాధారణ కాంతిలో కనిపించని తెలంగాణ ప్రభుత్వ చిహ్నాన్ని ప్రత్యేక సిరాతో ముద్రించారు. అతినీలలోహిత కాంతి కింద ఈ గుర్తు స్పష్టంగా వెలుగుతుంది. దీంతో కార్డును రహస్యంగా తనిఖీ చేయడంతోపాటు అవసరమైన సందర్భాల్లో యంత్రాల సాయంతోనూ వేగంగా ధ్రువీకరించవచ్చు. భద్రతా ప్రమాణాలను అనేక స్థాయుల్లో ఏర్పాటు చేయడం ద్వారా నకిలీ కార్డుల తయారీని మరింత కష్టతరం చేశారు. స్మార్ట్ రేషన్‌కార్డులో అత్యంత కీలకమైన అంశంగా ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. లబ్ధిదారుల వివరాలను భద్రంగా ధ్రువీకరించేందుకు దీనిని ఉపయోగించనున్నారు. అధీకృత సాఫ్ట్‌వేర్ లేదా స్కానింగ్ వ్యవస్థ ద్వారా మాత్రమే క్యూఆర్ కోడ్‌లోని సమాచారాన్ని ధ్రువీకరించేలా సాంకేతికతను రూపొందించారు. కార్డు సీరియల్ నంబర్ తదితర డిజిటల్ సమాచారాన్ని ఇందులో భద్రపరచవచ్చు. అధీకృత వ్యవస్థలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు మాత్రమే సంబంధిత వివరాలను నిర్ధారించే అవకాశం ఉంటుంది. ఈ విధానంతో రేషన్ కార్డుల నిర్వహణలో పారదర్శకత పెరగడంతోపాటు లబ్ధిదారుల గుర్తింపు మరింత సులభతరం కానుంది. నకిలీ కార్డుల తయారీ, వాటి వినియోగాన్ని నియంత్రించేందుకు భద్రతా వ్యవస్థలు ఉపయోగపడనున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో అర్హులైన వారికి ప్రయోజనాలు సక్రమంగా అందేలా చేయడమే కొత్త స్మార్ట్ రేషన్‌కార్డుల ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

## పైలట్ గంజాయి వాడకం వివాదం.. ఎయిరిండియా కీలక నిర్ణయం

ఫుకెట్–ఢిల్లీ విమాన ఘటనలో పైలట్ గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. తమ సంస్థలో పనిచేస్తున్న పైలట్లందరికీ తప్పనిసరిగా సైకోయాక్టివ్ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించాయి. ఈ ప్రక్రియ గురువారం (ఆగస్టు 13) నుంచే అమల్లోకి వచ్చిందని సంస్థలు స్పష్టం చేశాయి. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లలో కలిపి మొత్తం 5,000 మందికి పైగా పైలట్లు పనిచేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమైన ఎటువంటి మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు వాడలేదని నిర్ధారించుకునేందుకు ఈ పూర్తిస్థాయి స్క్రీనింగ్ చేపడుతున్నట్లు సంస్థలు తమ పైలట్లకు పంపిన అంతర్గత సందేశంలో పేర్కొన్నాయి. గురుగ్రామ్ అకాడమీలో శిక్షణ సమయంలో, విమానం నడిపిన తర్వాత బ్రీఫింగ్ సెంటర్లలో, ఇతర కార్యాలయాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రయాణికులు, భాగస్వాములకు భద్రతపై భరోసా కల్పించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎయిర్‌లైన్ వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 4న ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిరిండియా విమానం గాల్లో తీవ్రమైన కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో విమానం అకస్మాత్తుగా 300 అడుగుల ఎత్తును కోల్పోవడంతో, సిబ్బంది సహా కనీసం 24 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన జరిగినప్పుడు విమానంలో 137 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో పైలట్–ఇన్–కమాండ్ గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. దశాబ్దాలుగా సంపాదించుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే గ్రూప్‌లోని పైలట్లందరికీ వెంటనే పూర్తిస్థాయి స్క్రీనింగ్ ప్రారంభిస్తున్నామని ఎయిరిండియా ఫ్లైట్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పైలట్లకు పంపిన సందేశంలో నొక్కిచెప్పారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనల ప్రకారం ఇప్పటికే నిర్వహిస్తున్న రాండమ్ పరీక్షలకు ఇది అదనమని సంస్థలు స్పష్టం చేశాయి.

## భారత్‌తో సరిహద్దు వివాదం.. ఒరిజినల్ పత్రాలపై చేతులెత్తేసిన నేపాల్

భారత్‌తో దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ఇరు దేశాల మధ్య సరిహద్దులను ఖరారు చేసిన 1816 నాటి చారిత్రక సుగౌలీ ఒప్పందానికి సంబంధించిన అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయో లేదో స్పష్టంగా తెలియదని నేపాల్ ప్రభుత్వం పార్లమెంటుకు వెల్లడించింది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలపై భారత్‌తో వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. నేపాల్ విదేశాంగ మంత్రి షిశిర్ ఖనాల్ ఈ విషయాన్ని ప్రతినిధుల సభలో స్వయంగా వెల్లడించారు. కొన్ని ఒప్పందాలకు సంబంధించిన రికార్డులు నేషనల్ ఆర్కైవ్స్‌లో ఉన్నప్పటికీ, అవి అసలైన ఒప్పంద పత్రాలా కాదా అనే విషయంపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. సుగౌలీ ఒప్పందంతో పాటు, 1950 నాటి శాంతి, స్నేహ ఒప్పంద పత్రాలు కూడా తమ వద్ద ఉన్నట్టు కొన్ని రికార్డుల ద్వారా తెలుస్తోందని.. అయితే, పార్లమెంటరీ కమిటీ ఆర్కైవ్స్, మ్యూజియంలు, వివిధ మంత్రిత్వ శాఖలలో శోధించినప్పటికీ, ఈ రెండు కీలక ఒప్పందాల అసలు ప్రతులు లభ్యం కాలేదని వివరించారు. 1814–16 మధ్య జరిగిన ఆంగ్లో–నేపాల్ యుద్ధం అనంతరం సుగౌలీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, కాళీ (మహాకాళి) నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దుగా నిర్ణయించారు. అయితే, ఆ నది లింపియాధురా వద్ద ఉద్భవిస్తుందని, కాబట్టి కాలాపానీ, లిపులేఖ్ ప్రాంతాలు తమవేనని నేపాల్ వాదిస్తోంది. దీనికి భిన్నంగా, లిపులేఖ్ సమీపంలోని నీటి బుగ్గల నుంచి నది ప్రారంభమవుతుందని, చారిత్రక పరిపాలనా రికార్డుల ప్రకారం ఈ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ స్పష్టం చేస్తోంది. 2020లో ఈ మూడు ప్రాంతాలను కలుపుతూ నేపాల్ తన నూతన రాజకీయ పటాన్ని విడుదల చేయగా, భారత్ దానిని తీవ్రంగా తోసిపుచ్చింది.

## విద్యుత్ ప్రమాదాలకు బాధ్యత తప్పదు

తీవ్ర ముప్పు ఏర్పడుతుందని తెలిపింది. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు పరిహారం అందించాల్సిన బాధ్యత విద్యుత్ సంస్థలపై ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ప్రమాదం ఎలా జరిగింది, బాధితుడి పాత్ర ఏమిటి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రతి సందర్భంలోనూ విద్యుత్ సంస్థదే సంపూర్ణ బాధ్యత అని చెప్పడం సాధ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. విద్యుత్ ప్రమాదాల స్వభావాన్ని బట్టి బాధ్యతను నిర్ణయించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా వ్యవస్థలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని స్పష్టం చేస్తూనే.. అన్ని ప్రమాదాలను ఒకే కోణంలో చూడకూడదని పేర్కొంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సంబంధిత వ్యక్తుల చర్యలు, విద్యుత్ సంస్థ నిర్వహణలో ఉన్న లోపాలు తదితర అంశాలను పరిశీలించిన తర్వాతే బాధ్యత, పరిహారాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని సూచించింది. ఇదే సమయంలో కర్ణాటక హైకోర్టు బాధితులకు అధిక పరిహారం నిర్ణయించేందుకు మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలను వర్తింపజేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. విద్యుత్ ప్రమాదాలకు సంబంధించిన పరిహారాన్ని నిర్ణయించేటప్పుడు సంబంధిత న్యాయ సూత్రాలు, ఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపింది. మోటారు వాహన ప్రమాదాలకు వర్తించే నిబంధనలను విద్యుత్ ప్రమాదాలకు యథాతథంగా వర్తింపజేయడం సముచితం కాదని పేర్కొంది. ఈ నేపథ్యంలో కర్ణాటక పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు అనుమతించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పుల్లోని బాధ్యత, పరిహారానికి సంబంధించిన అంశాలను పునఃపరిశీలిస్తూ ధర్మాసనం తన నిర్ణయాన్ని వెల్లడించింది. విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరాన్ని గుర్తిస్తూనే.. సంస్థలపై బాధ్యతను నిర్ణయించేటప్పుడు చట్టపరమైన ప్రమాణాలను, ఘటనకు సంబంధించిన వాస్తవాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుందని ఈ తీర్పు స్పష్టం చేసింది.

## బంగ్లాదేశ్‌లో కరెంట్ కష్టాలు.. భారత్ సహకారం కోరిన పొరుగుదేశం

చేపట్టింది. విద్యుత్ పొదుపులో భాగంగా రాత్రి ఎనిమిది గంటలకే షాపింగ్ మాల్స్, దుకాణాలు, మార్కెట్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంధన కొరతను అధిగమించేందుకు అదనపు డీజిల్ సరఫరా చేయాలని భారత్‌ను అభ్యర్థించింది. దేశంలో విద్యుత్ డిమాండ్ 18,000 మెగావాట్లకు చేరగా, సరఫరా మాత్రం 13,000 మెగావాట్లకే పరిమితమైంది. సహజవాయువు కొరత కారణంగా సుమారు 1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. గత నెలలో ఒక టెర్మినల్‌లో సంభవించిన అగ్నిప్రమాదం వల్ల ఎల్‌ఎన్‌జీ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రెండు ఎల్‌ఎన్‌జీ నౌకలు కూడా సరుకును అన్‌లోడ్ చేయలేకపోయాయి. మైమెన్‌సింగ్, బరిశాల్, రంగ్‌పూర్, సిల్హెట్ వంటి ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఆగ్రహానికి గురైన స్థానికులు విద్యుత్ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సంక్షోభం పరిశ్రమలు, రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో ఏరేటర్లు పనిచేయకపోవడంతో రైతులు భారీగా నష్టపోతుండగా, వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియా–బంగ్లాదేశ్ ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ ద్వారా అదనపు డీజిల్ పంపాలని బంగ్లాదేశ్ ఇంధన శాఖ మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ భారత హైకమిషనర్‌ను కోరారు. ప్రస్తుతం ఉన్న ఒప్పందం ప్రకారం భారత్ ఏటా 1,80,000 మెట్రిక్ టన్నుల డీజిల్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తోంది. అయితే, దిగుమతి చేసుకునే ఇంధనంపైనే అధికంగా ఆధారపడటం వల్ల తక్షణమే ఉపశమనం లభించే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## కాళేశ్వరం, యూనిటీ మాల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి: రఘునందన్‌రావు

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై కేవలం మూడు బ్యారేజీలకు మాత్రమే పరిమితం కాకుండా, డీపీఆర్ తయారీ నుంచి ముగింపు చెల్లింపుల వరకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోరుతూ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే లేఖ రాయాలని, తానే స్వయంగా కేంద్ర హోంమంత్రిని కలిసి విచారణ ముందుకు సాగేలా కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 202 కోట్ల నిధులు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమితో చేపట్టనున్న 'యూనిటీ మాల్' ఒప్పందంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపైనా విచారణ జరగాలని రఘునందన్ రావు అన్నారు. గతంలో కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిపినప్పుడు, ఇప్పుడు కాంగ్రెస్ తప్పులపైనా దర్యాప్తు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన 10 ఎకరాల భూకేటాయింపుతో పాటు ప్రస్తుత యూనిటీ మాల్ ఒప్పందంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని, అవి కేవలం కస్టోడియన్లుగా మాత్రమే ఉండాలని ఎంపీ తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రజల సొమ్మును దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని, అవినీతిలో ఈ రెండూ ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్న అన్నదమ్ముల్లా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రింగ్ రోడ్డు, ఫార్ములా–ఈ రేస్, కాళేశ్వరం వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మారుస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించిన ఆయన, ఈ దోపిడీకి ముగింపు పలకాలంటే తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని పిలుపునిచ్చారు.

## హీరోలు రానా, వెంకటేశ్ లకు ఎదురుదెబ్బ.. కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్ : ప్రముఖ సినీ నటులు వెంకటేశ్, రానా, దగ్గుబాటి అభిరామ్, నిర్మాత డి. సురేశ్ బాబులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తమపై నమోదైన చోరీ, అతిక్రమణ కేసులను కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఆస్తికి సంబంధించిన సివిల్ వివాదం పెండింగ్‌లో ఉన్నంత మాత్రాన, క్రిమినల్ కేసు విచారణను నిలిపివేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో గల డెక్కన్ కిచెన్ రెస్టారెంట్ ఆస్తికి సంబంధించి వ్యాపారవేత్త కోరె నందు కుమార్ ఈ కేసు దాఖలు చేశారు. తాను లీజుకు తీసుకున్న స్థలంలోని నిర్మాణాలను నిందితులు అక్రమంగా కూల్చివేశారని, చట్టవిరుద్ధంగా ప్రాంగణంలోకి ప్రవేశించి విలువైన వస్తువులను అపహరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను, తన కుటుంబాన్ని బెదిరించడమే కాకుండా, కోర్టు స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ నిందితులు వాటిని బేఖాతరు చేశారని ఆరోపించారు. ఈ వివాదం పూర్తిగా సివిల్ వ్యవహారమని, దీనిపై క్రిమినల్ విచారణ జరపడం సరికాదని దగ్గుబాటి కుటుంబ సభ్యులు, వారి అకౌంటెంట్ గడ్డం విశ్వనాథం హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ వాదనతో జస్టిస్ ఎన్. తుకారాంజీ ధర్మాసనం ఏకీభవించలేదు. ఒకే వివాదంలో సివిల్, క్రిమినల్ అంశాలు మిళితమై ఉండవచ్చని, నేరపూరిత చర్యలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నప్పుడు విచారణను అడ్డుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదు, వాంగ్మూలాలు, ఫోటోలు, వీడియో సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కింది కోర్టు మెజిస్ట్రేట్ ఈ కేసును విచారణకు స్వీకరించారని హైకోర్టు అభిప్రాయపడింది. లోతైన విచారణ ద్వారానే వాస్తవాలను తేల్చాల్సి ఉంటుందని, ప్రాథమిక దశలో సెక్షన్ 482 కింద కేసును కొట్టివేయలేమని వెల్లడించింది. ఈ తీర్పుతో నాంపల్లిలోని 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు విచారణ యథావిధిగా కొనసాగనుంది.

## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!



వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# మహిళా భద్రత- మనందరి బాధ్యత- సురక్షిత మహిళ- సురక్షిత సమాజం

### యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా భద్రత, బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు







యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ పి అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా భద్రత మరియు బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో మహిళలు, బాలలు, విద్యార్థులు మరియు ప్రజలకు మహిళల భద్రత, బాలల రక్షణ, వేధింపుల నివారణ, బాలలపై దాడులు, సైబర్ భద్రత, బాలల అక్రమ రవాణా, గృహ హింస మరియు మహిళలు, బాలలపై జరిగే ఇతర నేరాలపై అవగాహన కల్పించారు.అన్యాయం, వేధింపులు లేదా దుర్వినియోగానికి గురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని మహిళలు, బాలలకు సూచించారు. ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించడం, నేరాలను వెంటనే పోలీసులకు తెలియజేయడం, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం మరియు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్రమాదాల నుంచి బాలలను రక్షించుకోవడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల రక్షణలో కీలక పాత్ర పోషించాలని పోలీసు అధికారులు సూచించారు. మహిళలు, బాలలపై నేరాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు.మహిళలు మరియు బాలల భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఎస్ పి అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి మహిళ, ప్రతి బాలుడు భద్రత, రక్షణ మరియు ధైర్యంతో పోలీసులను ఆశ్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు --- సమాజం మొత్తం కలిసికట్టుగా నిర్వహించాల్సిన బాధ్యత.యాదాద్రి భువనగిరి పోలీస్ --- మహిళా భద్రత, బాలల రక్షణ మరియు సురక్షిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం



## ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం నిర్వహించిన మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక

ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 21( వార్త మిర్రర్):ఈరోజు శ్రావణమాసం సందర్భంగా రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమం మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించి రకరకాల నైవేద్యాలు పెట్టి మహిళలందరూ వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించి పూజా తదనంతరం మహిళలు ఒక్కరికి ఒక్కరు వాయినాలు ఇచ్చి పుచ్చు కోవడం జరిగింది ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కసారి వచ్చే శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రత పూజకు విశిష్ట ప్రాముఖ్యత కలిగి ఉన్నది మరి ముఖ్యంగా మహిళలు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారిని గౌరమ్మ రూపంలో పోల్చుకొని అమ్మవారిని చూడముచ్చటగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో నిష్ఠతో వరలక్ష్మీ వ్రతం నోచుకోవడం జరుగుతుంది మహిళలందరూ సుమంగళి గా ఉండాలని పసుపు కుంకుమలు వాయనాలు ఒక్కరికి ఒక్కరు ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుంది అమ్మవారి ఆశీస్సులతో భువనగిరి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ముఖ్యంగా వర్షాలు కూడా బాగా కురవాలని ఆ అమ్మవారిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రేవతి రమణ అనసూయ లక్ష్మీ లావణ్య మణెమ్మ కళ్యాణి మల్లమ్మ శ్యామల లత హరిత స్రవంతి వీక్షణ తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన- ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్






యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో వృత్తిపరమైన పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పోలీస్ స్టేషన్‌ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడం లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జనరల్ డైరీ జి డి ఎంట్రీలు, సి సి టి ఎన్ ఎస్ పనితీరు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, వివిధ రిజిస్టర్లు, రికార్డులు మరియు ఇతర కార్యాచరణ అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు మరియు మొత్తం పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను సమీక్షించారు.అన్ని చట్టబద్ధమైన రికార్డులు, రిజిస్టర్లు మరియు డిజిటల్ ఎంట్రీలను కచ్చితంగా, క్రమబద్ధంగా, ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సమర్థవంతమైన పోలీసింగ్‌కు సరైన రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, సందర్శకుడితో మర్యాదగా, ఓర్పుతో, గౌరవప్రదంగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో స్వీకరించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించి ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు, సైబర్ మోసాలు, ఇతర నేరాల తీరు మరియు వాటి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడం, ప్రజలతో సమన్వయం పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం మరియు నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడం ఆధునిక పోలీసింగ్‌లో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు.క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తి నైపుణ్యం, సమగ్ర రికార్డుల నిర్వహణ మరియు ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన సమర్థవంతమైన పోలీసింగ్‌కు ప్రాథమిక సూత్రాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ సిబ్బంది పూర్తి బాధ్యత, అంకితభావం మరియు వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## సంస్థాన్ లో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 ( వార్త మిర్రర్ ): నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ శివ భక్త మార్కండేశ్వర దేవాలయంలో శుక్రవారం ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రతంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ భక్త మార్కండేశ్వర దేవాలయ అధ్యక్షుడు సురపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేశం చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య కోశాధికారి ఏలే నరసింహ, కార్యవర్గ సభ్యులు మేకని యాదగిరి శ్రీనివాస్, చేనేత సహకార సంఘం కార్యదర్శి దోర్నాల అంజయ్య, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు పగిడిమర్రి విష్ణు, కర్నాటి శోభా బోల్ల కావ్య

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సరూర్నగర్ అనాధ పాఠశాలలో అల్పాహార వితరణ

### విద్యార్థుల సమక్షంలో అద్విక్, ఆర్యన్ మొదటి పుట్టినరోజు వేడుకలు



మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం సరూర్నగర్ అనాధ పాఠశాల లో కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అద్విక్ ఆర్యన్ మొదటి పుట్టినరోజు వేడుక సందర్భంగా 300 మంది పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనాధ పాఠశాల విద్యార్థులు కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు కేక్ కట్ చేసి అద్విక్ ఆర్యన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాధ విద్యార్థులకు సేవ చేయాలనుకునేవారు మా కృష్ణ గోపాల్ సేవాసమితి సంప్రదించాలని తెలిపారు








## మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

### డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 ( వార్త మిర్రర్) నారాయణపురం మండలం మహాసభ స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యరీత్యా స్థానికంగా నిర్మాణంలో ఉన్న 5 పడకల ఆసుపత్రి సరిపోవడం లేదని జనాభా దృశ్య ముప్పై పడకల ఆసుపత్రిని నిర్మించి ప్రజల ఆరోగ్యం మెరుగు కోసం మెరుగైన వైద్యం అందించాలని అన్నారు మెరుగైన వైద్యం కావాలంటే రాజధాని హైదరాబాద్ కి వెళ్లాలని అన్నారు ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని అన్నారు గతంలో ప్రభుత్వ ఆసుపత్రి సర్వే సమయంలో అనేక లోపాలు బయటపడ్డాయని అన్నారు మండల కేంద్రంలో ముప్పై పడకల ఆసుపత్రి అవసరమని ముప్పై పడకల పడకల ఆసుపత్రి కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు డివైఎఫ్ఐ మహాసభలో పాల్గొన్న వారిలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుర్వి కిరణ్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దొంతబోయిన అమరేందర్, బాలు, జోకు మహేష్, జినుకల మహేష్, బొల్లెపల్లి కరుణాకర్, శివ తదితరులు పాల్గొన్నారు

# సంప్రదాయాల సౌరభం.. సంస్కారాల సొబగు.. శిశు మందిర్ ప్రత్యేకత!

### - సంస్కృతి--సంప్రదాయాలతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తూ.. భావితరాలకు విలువల బాట చూపిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్



కల్వకుర్తి, ఆగస్టు 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- చేతిలో పుస్తకం.. మనసులో సంస్కారం.. నడవడిలో క్రమశిక్షణ.. భారతీయ సంప్రదాయాల పై గౌరవం.. ఇవన్నీ కలగలిపి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న విద్యాలయంగా కల్వకుర్తిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రత్యేకతను చాటుకుంటోంది. అక్షర జ్ఞానంతో పాటు జీవన విలువలను బోధిస్తూ, 'విద్యతో విజ్ఞానం సంస్కారంతో వ్యక్తిత్వం' అనే భావనకు ప్రతిరూపంగా నిలుస్తోంది.

**పండుగను జరపడం కాదు.. దాని వెనుక ఉన్న పరమార్థాన్ని పరిచయం చేయడం!**

భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత, ప్రతి ఆచారానికి ఒక అంతరార్థం ఉందనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పాఠశాలకు చెందిన సుమారు 50 మంది గృహిణులు సంప్రదాయబద్ధంగా పాల్గొని వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూల అలంకరణలు, పూజా మంత్రోచ్చారణలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని మహిళలు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మన పూర్వీకులు అందించిన సంప్రదాయాల విలువ, వాటి వెనుక ఉన్న కుటుంబ, సామాజిక భావనలను తెలుసుకునే అవకాశం లభించింది.

**తరగతి గదిలో పాఠాలు.. జీవితంలో విలువలు**

శిశు మందిర్ ప్రత్యేకత కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇవ్వడంలోనే ఉందని చెప్పవచ్చు. పెద్దలను గౌరవించడం, గురువులను ఆదరించడం, క్రమశిక్షణ పాటించడం, దేశభక్తిని పెంపొందించుకోవడం, సమాజం పట్ల



బాధ్యతగా ఉండటం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా పాఠశాల కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.అక్షరాలు జీవితానికి దారి చూపితే.. సంస్కారం ఆ దారిలో ఎలా నడవాలో నేర్పుతుంది అనే ఆలోచనకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రయత్నం పాఠశాలలో కనిపిస్తోంది.

**భారతీయతను భావితరాలకు అందించే వేదిక**

ఆధునిక విద్యతో పాటు మన మూలాలను, మన సంస్కృతిని మరచిపోకుండా ఉండేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ పర్వదినాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మన సంప్రదాయాలను తెలుసుకుని.. వాటి గొప్పతనాన్ని అర్థం చేసుకుని.. భవిష్యత్ తరాలకు అందించే బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందిస్తోంది. ఈ కార్యక్రమంలో పాఠశాల సహకార్యదర్శి గుగ్గిల శంకర్, ప్రధానాచార్యులు సేవకుల రాజు, ఆచార్యులు, మాతృజీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు ప్రసాదం పంపిణీ చేశారు.విద్యార్థి చేతిలో పుస్తకంతో పాటు మన సంస్కృతిని నిలబెట్టే బాధ్యతను కూడా పెట్టినప్పుడే విద్య సంపూర్ణమవుతుంది. ఆ దిశగా అడుగులు వేస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్.. కల్వకుర్తిలో విద్యతో పాటు సంస్కారానికి చిరునామాగా నిలుస్తోంది.



## తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రిన్సిపాల్‌నే హతమార్చడం దారుణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 21

నల్గొండ జిల్లాలో ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డిని ఆమె వద్దే చదువుకున్న విద్యార్థులే దారుణంగా హత్య చేయడం అత్యంత విషాదకరమని ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలే శేఖర్ అన్నారు. రూపారెడ్డి మృతికి సంతాపంగా ప్రగతి పాఠశాలలో ప్రార్థనా సమయంలో విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలే శేఖర్ మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మానవతా విలువలను నేర్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువునే విద్యార్థులు హతమార్చడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, గురువుల పట్ల గౌరవ భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన విద్యార్థులు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# విజ్‌డమ్ పాఠశాల లో శ్రీరామ హృదయ కలశ పూజ, శ్రీ వరలక్ష్మీ వ్రతం...

## విజ్‌డమ్ విద్యాసంస్థ అధినేత ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్ట్ 21

జగిత్యాల జిల్లా రాయికల్‌లోని విజ్‌డమ్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర, వరలక్ష్మి మహావ్రతం కార్యక్రమాలు విజ్ డమ్ విద్యసంస్థ అధినేత జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా బాధ్యులు ఎద్దండి నివేదిత – ముత్యంపు రాజురెడ్డి ఆదర్శ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, దేశభక్తి పెంపొందించడంతో పాటు ఆచార్యులు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవడాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర పాఠశాలకు తీసుకవచ్చే భాగ్యం కలగడం అదృష్టమని అన్నారు. మొబైల్ అడిక్షన్, తల్లిదండ్రుల అతిగారాబం చిన్న వయసు నుండి జల్సాలకు అలవాటు కావడం వంటి సమస్యలు ప్రస్తుత హై స్కూల్ పిల్లలలో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. ప్రతిరోజు పోషకుల ప్రత్యక్ష పర్యవేక్షణతో పాటు ఆధ్యాత్మికతతోనే విద్యార్థుల్లో మంచి ఆలోచనలు, సత్ప్రవర్తన, బాధ్యతాయుతంగా నడుచుకోవడం వలన దేశభక్తి పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, కలశానికి భక్తిశ్రద్ధలతో అక్షింతలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, అంబల్ల శివ, మరింగంటి కళ్యాణాచార్యులు, లక్ష్మి, సరోజ, రాణి, శశి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆచార్యులవారి, శ్రీవరలక్ష్మీ మాత, శ్రీరామచంద్రుని, అనుగ్రహ ప్రసాదం పొందారు.

# శ్రావణ మాసం శ్రీ వరలక్ష్మి వ్రతం నవమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

## పంచామృత అభిషేకం గాజుల అలంకరణ
## అమ్మ వారికి ముడుపు సమర్పణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 21 జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం శ్రీ వరలక్ష్మి వ్రతం శుక్రవారం నవమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, పాలభిషేకం లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భం గా కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహ కార్యదర్శి భారతాల సాగర్– గీత, మహిళా సభ్యులు వడ్ల గట్ట స్వాతి, అంజలి, కావ్య, ప్రసన్న, రజిత, పుష్పలత, లక్ష్మి, యశోద, జ్యోతి, ఉషారాణి, సన్నిహిత, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహికంగా వరలక్ష్మి వ్రతం..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగష్టు 21

శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతం వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్చరణలతో అమ్మవారి వ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళా భక్తులు తమ యొక్క సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ నిర్వహించేదే శ్రీ వరలక్ష్మి వ్రతం ఈ సందర్భంగా దేవాలయంలో వందలాది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, గగులోతు అరుణ శంకర్ నాయక్, దాడి యశ్వంత్ రెడ్డి, ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ మంజుల,పెద్ది స్వాతి కిషోర్ శర్మ, ఉప్పల కుసుమ, చింతల విజయలక్ష్మి, చింతల కరుణ, ఉప్పల దీపిక, పల్సర్ శ్రావణి,జక్కర్తి స్వాతి, దేవరపల్లి కరుణశ్రీ, దాచేపల్లి లక్ష్మి, దాచేపల్లి రమాదేవి, సింగరికొండ శైలజ, గర్దాసు లక్ష్మి, పారా అనసూయ, మిరియాల లక్ష్మీ ప్రియ, మొగుదాల వెంకటేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, కాసాని అయిలమ్మ, మునుకుంట్ల జయమ్మ, బడుగు గౌరీశ్వరి, బొబ్బిళ్ళ యశోద, చింతకింది ప్రవళిక, సుర్వి జంగమ్మ, రేగలగడ్డ శిరీష, సుర్వి నికిత, బాలగోని ప్రగతి, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.....

# నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు

## రిజిస్ట్రేషన్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువస్తాం..

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

## అభివృద్ధి సంక్షేమ మాప్రభుత్వం లక్ష్యం.. మంత్రి అడ్లూరి..



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 21

జగిత్యాల జిల్లాలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంతో ప్రజలకు మెరుగై సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి జగిత్యాల మున్సిపాలిటి పరిధిలోని ధరూర్ క్యాంప్‌లో నూతనంగా మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగుల మరియు ట్రాన్స్‌జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సి.సి.ఎల్. ఏ. కమిషనర్ లోకేష్ కుమార్, స్పెషల్ సెక్రటరీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎం .డి. హౌసింగ్ గౌతం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఒకే రోజు జగిత్యాల జిల్లాలో రూ. 11.80కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చూడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లు, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, భీమారం తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లు, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు, మాల్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్లు, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.40 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనాలను నిర్మించడం ద్వారా ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, సౌకర్యవంతంగా అందించేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, అధికారులు మరియు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర శాఖల సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. కార్యాలయాల నిర్మాణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో పరిపాలనా సౌకర్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు ప్రధాన లక్ష్యాలుగా తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి సభ్యులు ఎల్ .రమణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యం , వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జగిత్యాల జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, నరసింహ రావు, జీవాకర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగజ్యోతి, మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, రాయికల్ మున్సిపల్ చైర్మన్, ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ఆలయాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 21

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని శ్రీ లలితాంబికా శక్తిపీఠం, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో శ్రావణమాసం శుక్రవారం, వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారిని దర్శించుకొని ఓడి బియ్యం సమర్పించి, కుంకుమ పూజలు చేశారు. ప్రతి శ్రావణ మాసంలో పూర్ణిమ తిథికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. ఆలయంలో తెల్లవారుజాము నుంచి అమ్మవారి మూలవిరాట్కు ఫల పంచామృత అభిషేకంతోపాటు, శ్రీ చక్ర, విశేష పూజలు, సహస్రనామ కుంకుమార్చన, స్వర్ణ రజిత ఆభరణాలతో, వర్ణమయ పుష్పాలతో అలంకరణ చేశారు. ఉదయం నుంచి సామూహిక కుంకుమార్చనలు, వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు. చికిత్స అనంతరం పలాశ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి పలాశ్ సోదరి పలాక్ ముచ్చల్ ఇన్‌స్టా వేదికగా స్టోరీ షేర్ చేశారు. 'స్మృతి మంధాన నాన్నగారికి అనారోగ్యం కారణంగా, మంధాన, పలాశ్ వివాహం ప్రస్తుతానికి ఆగిపోయింది. ఈ సమయంలో అందరూ ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుతున్నానంటూ పోస్ట్ చేశారు.

# ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి.ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అర్ధంగా వైదొలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

# మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్

గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది. 2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0–3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు తగ్గించాయి.